TO-DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## విలేకరులు కావలెను

మా తెలుగు దినపత్రిక, న్యూస్ ఛానల్‌కు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో, అన్ని మండలాల్లో రిపోర్టర్లుగా పనిచేయాలన్న ఉత్సాహం, మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన కలిగిన ఔత్సాహిక యువతీ యువకులకు మా ఆహ్వానం. వివరాలకు సంప్రదించండి.

**98665 32777**

TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక నిజం మా నైజం

పంచాంగం - 17 జూన్ 2025 - మంగళవారం


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు
జ్యేష్ఠ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - తె. 5:45
సూర్యాస్తమయం - సా. 6:48
తిథి - షష్ఠి మ. 2:43 వరకు - తరువాత సప్తమి
సంస్కృత వారం - భౌమ వాసరః
నక్షత్రం - శతభిష రా. 12:50౦ వరకు
తరువాత పూర్వాభాద్ర
యోగం - విష్కంభ ఉ. 9:31 వరకు
కరణం - వనిజ మ. 2:43 వరకు, వనిజ మ. 2:43 వరకు
వర్జ్యం - ఉ. 8:21 నుండి ఉ. 9:56 వరకు
దుర్ముహూర్తం - ఉ. 8:22 నుండి ఉ. 9:14 వరకు, రా. 11:11 నుండి రా. 11:55 వరకు
రాహుకాలం - మ. 3:32 నుండి సా. 5:10 వరకు
యమగండం - ఉ. 9:01 నుండి ఉ. 10:39 వరకు
గుళికాకాలం - మ. 12:17 నుండి మ. 1:54 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:09 నుండి తె. 4:57 వరకు
అమృత ఘడియలు - సా. 5:53 నుండి రా. 7:28 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:51 నుండి మ. 12:43 వరకు

సంపుటి: 2 సంచిక: 231 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్రప్రదేశ్ మంగళవారం, జూన్ 17 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,

## నేటి నుంచే

# రైతు భరోసా అందచేత



● రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ ● ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు ● సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్16:** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు.

మిగతావి 2లో

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోదీ



**సైప్రస్, జూన్ 16:** సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వనీయ దేశమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలిపారు. మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం అని అన్నారు. సైప్రస్ దేశం నుంచి ప్రధాని మీడియాతో మాట్లాడుతూ.. సైప్రస్‌కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవి అవకాశం రావడంపై భారత్ తరపున శుభాకాంక్షలు తెలియజే శారు. సైప్రస్ నాయకత్వంలో

మిగతావి 2లో

## బీఆర్ఎస్ వందేళ్ల

# విధ్వంసం

☛సిరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం
☛రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
☛రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి




**రంగారెడ్డి,జూన్16:** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫె సర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరి యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూని వర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటిం చారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి

మిగతావి 2లో



## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

☛ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
☛గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
☛నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
☛కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూన్16:** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు.

మిగతావి 2లో

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణనకు

# నోటిఫికేషన్

- విడుదల చేసిన హోంశాఖ



**న్యూఢిల్లీ, జూన్ 16:** దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమ వారం గెజిట్ నోటి ఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కిం పు ప్రక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్ల య్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమం లోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రా్రష్టాల్లో స్థాని

మిగతావి 2లో



## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

- మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ అసహనం

**హైదరాబాద్,జూన్16:** స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో

మిగతావి 2లో

## ఎన్నిసార్లైనా విచారణకు

# వస్తా...

☛రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?
☛అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
☛జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
☛ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,జూన్16:** అధికారంలో కి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా

మిగతావి 2లో

## స్థానిక ఎన్నికలపై

# త్వరలోనే స్పష్టత

☛జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్ ☛మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



**ములుగు,జూన్16:** స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందనిరాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం

మిగతావి 2లో

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని, భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్ యూరోపియన్ యూనియన్ మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సైప్రస్ పర్యటన సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశం అని మోడీ చెప్పారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన ద్వైపాక్షిక సంబంధాలకు పునాది అని భారత్- సైప్రస్ సంబంధాలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటాయని మోడీ పేర్కొన్నారు.

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణనకు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపా లిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతు ంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతం గానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తు న్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుం టున్న ట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది.

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించ కుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రు లకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

## జాయినింగ్ ఆర్డర్ కోసం 20వేలు డిమాండ్

### - ఏసిబికి చిక్కిన ములుగు డిఇవో

ములుగు,జూన్16: జిల్లాలో అవినీతి నిరోధక శాఖ దాడు చేసింది. ములుగు జిల్లా డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కన్నాయిగూడెం మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ ఉద్యోగి జాయినింగ్ ఆర్డర్ కోసం డీఈఓ కార్యాలయంలో 20 వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేసినట్లు సమాచారం. ముందస్తు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు రైడ్ నిర్వహించారు. ఈ సమయంలో డీఈఓ పాణిని, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ లు బాధితుడి నుండి 20 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనితో ఏసీబీ అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## బండిపై ఎన్నికల కేసు కొట్టివేత

హైదరాబాద్,జూన్16: కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట కలిగింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. 2021 నవంబర్ 15న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు.

## నేటి నుంచే రైతు భరోసా అందచేత

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగళవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక ప్రసారం చేసింది.ఈ సందర్భంగా సిఎం మాట్లా డుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తు న్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్సిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

## ఎన్నిసార్లైనా విచారణకు వస్తా...

(మొదటి పేజీ తరువాయి)

వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

## స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

(మొదటి పేజీ తరువాయి)



రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు.

## బిజెపి కార్యాలయం ముందు ధర్నా చేయండి

- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బిజెపి కార్పోరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు



హైదరాబాద్,జూన్16: బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిస్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు.

## ఎల్ ఎస్ బేకరీ నిర్వాహకులపై

# చర్యలు తీసుకోవాలి



### బాధితురాలు భర్త వజ్రపు నరసింహ

**టుడే తెలంగాణ సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని డిమార్ట్ పక్కన ఎల్ ఎస్ బేకరీలో ఆదివారం సాయంత్రం తమ కూతురు జన్మదినం సందర్భంగా భార్యతో కలిసి ఎల్ఎస్ బేకరీలో కేక్ కొనుగోలు చేశానని కేక్ కట్ చేసి కేక్ తిన్న అనంతరం వాంతులు విరోచనాలు అయ్యాయని అస్వస్థకు గురి కావడంతో వెంటనే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి తరలించానని ఈ విషయాన్ని ఎల్ ఎస్ బేకరీ నిర్వాకుల దృష్టికి తీసుకెళ్ళగా ఎలాంటి స్పందనలేదని ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ పోలీస్, అధికారులు స్పందించి బాధ్యులైన బేకరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రం సీతారాం పురానికి చెందిన బాధితురాలు భర్త వజ్రపు నరసింహ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భార్య గర్భవతి కావడంతో ప్రసవం అనంతరం పుట్టబోయే బిడ్డకు, తల్లికి గాని ఏదైనా హాని జరిగితే బేకరీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పట్టణంలోని బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పరిశుభ్రమైన ఆహార పదార్థాలు విక్రయించేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు.

## కార్పోరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి,

# అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు



**టుడే తెలంగాణ సూర్యాపేట:** జిల్లాలో ఉన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి,అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) అధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ- టెక్నో, ఐఐటి,ఒలింపియాడ్ లాంటి తదితర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని అన్నారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ అనుమతి లేకుండానే ఎలాంటి రక్షణ లేనటువంటి భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.పాఠశాలల్లో ఆట స్థలాలు లేకపోవడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం దెబ్బతింటుందని అన్నారు.వీటిపై ఎన్ని సార్లు జిల్లా విద్యాశాఖాధికారి గారికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు.వెంటనే కలెక్టర్ గారు స్పందించి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని యెడల పిడిఎస్యు అధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయిలో ఎంపికలు



**టుడే తెలంగాణ సూర్యాపేట:** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ అకింపేట, ఆదిలాబాద్, కరీంనగర్ నందు నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించబడతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి గోడ పత్రికను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆధ్వర్యంలో నడిచే క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది ,నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయిలో 16- 06 -2025 నుండి 19-06- 2025 వరకు ఎంపిక నిర్వహించబడతాయని, కావున ఆసక్తిగల బాలబాలికలు సంబంధిత మండల విద్యాధికారి విద్యార్థి గారికి సంప్రదించాల్సిందిగా తెలపైనది. తెలంగాణలో మొదటిసారిగా రాష్ట్రంలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ http://tgss.telangana.gov.in వెబ్సైట్ ద్వారా పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా స్థాయిలో 25-06-2025 నా ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యపేట నందు ఎంపిక కార్యక్రమం నిర్వహించబడును. జిల్లా స్థాయిలో హాజరైన బాల బాలికలకు 9 మోటార్ క్వాలిటీ టెస్టులు నిర్వహించబడుతుంది, ఇందులో ప్రతిభ కనబరిచిన 20 బాలురు 20 బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపబడును, నాలుగో తరగతి విద్యార్థులు 8 నుండి 9 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి, పిల్లలు వారి వెంట స్టడీ సర్టిఫికెట్ జనన ధ్రువీకరణ పత్రం ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం వెంట తెచ్చుకోవాలి కావున అర్హత , ఆసక్తిగల బాల బాలికలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా ల్సిందిగా కలెక్టర్ తెజస్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, సతీష్ కుమార్, శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్, వివి అప్పారావు,శంకర్, నర్సింహరావు, ఆశోక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.-

# చెట్టును ఢీకొట్టిన కారు.. ఇద్దరు మృతి




**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా బీర్సాయిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ఈర్ల రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో వస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఉట్నూరు మండలం బీర్సాయిపేట వద్ద వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను ఉట్నూర్ దవాఖానకు తరలించారు.

# కర్రలు, కత్తులతో అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసులు



**ఏటూరు నాగారం :** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని అడవిలో ఆదివాసులు వేసుకున్న గుడిసెలను కూల్చివేసినందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కత్తులు, కర్రలతో ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరగబడ్డారు. గుడిసెలను అధికారులు తీసుక వచ్చిన జెసిబి, ట్రాక్టర్లను వెనక్కి పంపించారు. అటవీ శాఖ అధికారుల తీరుపై ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం..

## కాల్వశ్రీరాంపూర్ ఆయూష్ డాక్టర్ నిహారిక



**కాల్వశ్రీరాంపూర్. జూన్ 16 :** యోగా చేయడం వల్ల మానసికంగా, ఆరోగ్యంగా ఉంటామని ఆయుష్ డాక్టర్ నిహారిక అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రి ఆయుష్ డాక్టర్ నిహారిక బాల బాలికలకు సోమవారం యోగా తరగతులు నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ నిహారిక మాట్లాడుతూ ప్రతీరోజూ యోగా చేయడం వల్ల అనారోగ్యాలు దరిచేరకుండా ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. మానసికంగా ఎంతో ఉత్సాహంగా ఉంటామన్నారు. యోగా, నడకతో, మెడిటేషన్ తో విద్యార్థులలో ఏకాగ్రత పెరిగి చదువులో ఎంతో ముందుంటారు అన్నారు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా పిల్లలతోపాటు పెద్దలు, మహిళలు యువతీ యువకులు యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సునీత, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈఓ శ్రీనివాస్, వినీత్, ఏఎన్ఎం సరోజన, ఆశలు మౌనిక, సరోజన, శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### ప్రజావాణికి 102 దరఖాస్తులు

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**టుడే తెలంగాణ సూర్యాపేట:** ప్రజాభవన్, హైదరాబాద్ అలాగే సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని, తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 102 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి . రాంబాబు, వివి అప్పారావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే

## వెంటనే పరిష్కారం : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



**చర్లపల్లి, జూన్ 16 :** చర్లపల్లి డివిజన్ పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లి, కుషాయిగూడలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను శానిటరి అధికారి సుదర్శన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌ను స్వచ్ఛ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొవాలని ఆమె సూచించారు. డివిజన్‌లోని కాలనీవాసులు స్వచ్ఛత పాటించడంతోపాటు చెత్త సేకరించే సిబ్బందికే చెత్తను అందించాలని ఆమె సూచించారు. డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సీతరామిరెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, గోపాల్‌యాదవ్, భానుచందర్, మల్లేశ్‌లతోపాటు జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి కృషి : వెంకట మోహన్‌రావు

**రామవరం, జూన్ 16 :** కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ పనులను పూర్తి చేస్తామని, ఉద్యోగులను పలుమార్లు కార్యాలయాలకు తిప్పుకోకుండా వారి సమస్యలను త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషి చేస్తానని కొత్తగూడెం ఏరియా డిప్యూటీ జీఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్‌రావు తెలిపారు. సోమవారం విధుల్లో చేరిన సందర్భంగా పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, సిబ్బంది, జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వెంకట మోహన్‌రావు మాట్లాడుతూ.. అందరి సహకారంతో నిజాయితీగా పనిచేస్తూ పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవై పి.ఎం గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు మజ్జి, మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సేన్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీలు, ఏఐటీయూసీ యూనియన్ కె.సౌజన్య, ఐఎన్‌టీయూసీ యూనియన్ సీహెచ్.సాగర్, ప్రసాద్, ఉమర్, కిశోర్, అరవింద్, వెంకట రమణ, సౌజన్య, శివ చరిత, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణనకు గెజిట్ విడుదల చేసిన కేంద్రం



ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ( ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏండ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. కేంద్ర హోం శాఖ ఈ గెజిట్‌ను విడుదల చేసింది. రెండు దశల్లో జరుగనున్న ఈ ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. 2027 మార్చి 1వ తేదీ నాటికి ఇది పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026, అక్టోబర్ 1 నుంచి, రెండో దశలో భాగంగా 2027, మార్చి 1 నుంచి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో జన గణనను చేపట్టనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది.ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది.16 ఏండ్ల తర్వాత..దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతోపాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత.దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా 1931 నుంచి ఒకే విధమైన ప్రశ్నలే అడుగుతూ వస్తున్నారు. అయితే 1951 నుంచి ఇప్పటి వరకు అడగని ఒక ప్రశ్న ఈసారి జనగణనలో అడుగుతారు. అదే మీ కులం ఏంటి? అని. ఇందులో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల గురించి సమాచారం ఇంతకు ముందే ఉంది. అయితే ఈసారి జనగణనలో ప్రతి ఒక్కరికీ తమ కులం గురించి చెప్పే ఆప్షన్ ఉంటుంది. జనాభా లెక్కల సేకరణలో ఈసారి వస్తున్న పెద్ద మార్పు ఇదే. 1931 తర్వాత ఇప్పుడు జనగణన, కులగణనను ఒకేసారి చేపడుతున్నారు.

TO-DAY TELANGANA టుడే తెలంగాణ

## రాష్ట్రంలో నడిసేటివన్నీ డైవర్షన్ పాలిటిక్సే..
# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



### హామీలన్నీ ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**జగిత్యాల, జూన్ 16 :** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని, నడిసేటివన్నీ డైవర్షన్ పాలిటిక్స్ అని నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత స్పష్టం అన్నారు. జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంతతో కలిసి పాల్గొన్నారు. అంతకు ముందు సంప్రదాయ బద్దంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ ఎంపీ దామోదర్ రావు, ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారని, అలాగే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత మరో రూ.10 లక్షలు ఇచ్చారన్నారు.రాష్ట్రంలో వానాకాలం పంట సీజన్ మొదలైందనీ, రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చిందన్నారు. అది కూడా 60 శాతం మంది రైతులకే ఇచ్చిందని, మిగిలిన 40 శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలనీ డిమాండ్ చేశారు. నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా, రైతులందరికీ ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరినీ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పింఛన్లు పెంచలేదని, మహిళలకు రూ.2,500 ఇవ్వలేదనీ, ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందన్నారు. హామీల అమలుపై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని మా పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చి ఈ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందన్నారు.మొన్ననే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ని విచారణ చేసిందని, సోమవారం కేటీఆర్ ని ఏసీబీ విచారిస్తోందన్నారు. మేం వేధింపులకు భయపడే వాళ్ళం కాదనీ, కేటీఆర్ విచారణకు హాజరయ్యారని పేర్కొన్నారు. కేటీఆర్ విచారణ సందర్భంగా ఈ ప్రభుత్వం తెలంగాణ భవన్ కు తాళం వేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. మా కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమని, మా పార్టీ కలిసికట్టుగా ఎదుర్కొంటామన్నారు. అనంతరం కుంకుమ పూజలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు.. నర్సాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళన



**నర్సాపూర్, జూన్ 16:** స్కూల్‌కు వెళ్లేందుకు బస్సు సదుపాయం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డెక్కారు. గతంలో మూడు బస్సులు ఉండగా.. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క బస్సు కూడా నడపకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసు కుంది.వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామ సమీపంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలకు వస్తుంటారు. దీంతో నర్సాపూర్ నుంచి జక్కపల్లి మోడల్ స్కూల్ వరకు ఉదయం మూడు బస్సులు, సాయంత్రం బస్సులు నడిచేవి. కానీ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క బస్సు కూడా నడపలేదు. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వారు బైఠాయించి ఆందోళనకు దిగారు.నర్సాపూర్ నుంచి మోడల్ స్కూల్ వరకు బస్సు సర్వీసులను నడిపించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించిన నినాదాలు చేశారు. దీంతో చాలాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. బస్సు సౌకర్యం గురించి డిపో మేనేజర్‌ను అడిగితే.. ఈ నెల 20వ తేదీ తర్వాత వేస్తామని చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్సై జగన్నాథంతో తెలిపారు. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల అధిక డబ్బులు వెచ్చించి ఆటోల్లో వెళ్లాల్సి వస్తుందని.. డబ్బులు పెట్టలేని వారు ఇంటికే పరిమితం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డిపో మేనేజర్‌తో ఎస్సై జగన్నాథం మాట్లాడి రేపటి నుంచే బస్సు సర్వీసులు నడిపించాలని సూచించారు. దీనికి డిపో మేనేజర్ ఒప్పుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సమ్మె విరమించారు.

# కండక్టర్ లేకుండానే బయల్దేరిన బస్సు..
## ప్రయాణికులు చెప్పడంతో తిరిగి బస్టాండ్‌కు తీసుకెళ్లిన డ్రైవర్!



**గోదావరిఖని :** విధి నిర్వహణలో ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వహించాడు. ఆ బస్సులో తనతో పాటు రావాల్సిన కండక్టర్ వచ్చాడో లేడో కూడా పట్టించుకోకుండానే బస్సును స్టార్ట్ చేసి వెళ్లిపోయాడు. కొద్దిదూరం వెళ్లాక కండక్టర్ ఎక్కలేదనే విషయాన్ని ప్రయాణికులు గమనించి చెప్పడంతో తిరిగి బస్టాండ్‌కు బస్సును తీసుకెళ్లాడు. గోదావరిఖని డిపో పరిధిలో సోమవారం ఈ ఘటన జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. గోదావరిఖని బస్టాండ్ నుంచి కరీంనగర్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ %ూ%027 0286 ( గోదావరిఖని డిపో) బస్సు సోమవారం ఉదయం 11 గంటలకు బయల్దేరాల్సి ఉంది. అయితే హడావుడిగా వచ్చిన బస్సు డ్రైవర్ బస్సును స్టార్ట్ చేసి వెళ్లిపోయాడు. కొద్దిదూరం వెళ్లిన తర్వాత టికెట్లు తీసుకోవడానికి ఎవరూ రాకపోవడంతో పలువురు ప్రయాణికులు అనుమానంతో.. మీరే టికెట్ ఇస్తారా? అని బస్సు డ్రైవర్‌ను అడిగారు. దానికి కండక్టర్‌నే టికెట్లు ఇస్తాడని బదులిచ్చాడు. దానికి మరి బస్సులో కండక్టర్ లేడు కదా అని ప్రయాణికులు ఎదురు ప్రశ్నించడంతో బస్సు డ్రైవర్ షాకయ్యాడు. వెంటనే బస్సును ఆపి.. తిరిగి బస్టాండ్‌కు తీసుకొచ్చాడు.ఈ ఘటనపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కండక్టర్ ఎక్కాడో లేదో కూడా చూడకుండా విధిలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రవర్తనతో బస్సు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని నిలదీశారు. సంబంధిత డ్రైవ ర్‌పై గోదావరిఖని బస్ డిపో మేనేజర్‌కు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు.

## కుమ్మరిగూడలో తాగునీటి గోస..
### నాలుగు రోజులుగా భగీరథ నీళ్లు బంద్!



**షాబాద్, జూన్ 16:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లు కాలిపోవడంతో పాటు, మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగునీటి కోసం బిందెలు పట్టుకొని ప్రజలు ట్యాంకర్ల వద్దకు పరిగెత్తుతున్నారు.గ్రామానికి వచ్చిన నీటి ట్యాంకర్ ఒక ఇంటికి రెండు బిందెలు చొప్పున నీటిని అందిస్తుండటంతో తమకు నీరు సరిపోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ హయంలో ఏనాడు కూడా ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడలేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం తాగునీటి బాధలు తప్పడం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామంలో తాగునీటి సరఫరా బోర్లను మరమ్మత్తులు చేయించాలని.. తాగునీటి ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అత్యుత్సాహం.. కస్టమర్లను బలవంతంగా పంపించేసి..
# నిలోఫర్ కేఫ్‌ను మూసివేసిన పోలీసులు




**హైదరాబాద్** పోలీసులు మరోసారి అత్యుత్సాహం చూపించారు. తెలంగాణ భవన్ సమీపంలో బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 12లో ఉన్న నిలోఫర్ కేఫ్‌ను ఉన్నపళంగా మూసివేయించారు. కేఫ్ లోపల ఛాయ్ తాగుతున్న కస్టమర్లను కూడా బలవంతంగా బయటకు నెట్టుకొచ్చి అక్కడి నుంచి పంపించేశారు.ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విచారణ భాగంగా హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్యకర్తలు నిలోఫర్ కేఫ్ దగ్గర గుమిగూడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అత్యుత్సాహం చూపించారు.

## సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్.ప్రియాంక




**హైదరాబాద్, జూన్ 16 :** సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ గా సి.హెచ్.ప్రియాంక ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. ఆ శాఖ స్పెషల్ కమిషనర్ గా ఉన్న డా.హరీష్ ను తెలంగాణ జెన్కో ఎండీ గా బదిలీ చేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ గా ఉన్న సి.హెచ్. ప్రియాంక ను సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఇవాళ ఉదయం సచివాలయంలో డా.హరీష్ నుండి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ తో పాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ గా భాధ్యతలను స్వీకరించారు.స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంకకు సమాచార శాఖ, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎండీ గా వెళ్లిన డా.హరీష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు.

# నిబంధనలు పాటించని ప్రైవేట్
# స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి


**షాద్‌నగర్ టౌన్, జూన్16:** ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ విక్రయిస్తున్న నారాయణ, మేధా పాఠశాలలను సోమవారం తనిఖీ చేసి పాఠశాల ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్, టై బెల్టులు విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాఠశాలల్లోని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్ వంటి వస్తువులను తప్పకుండా తమ వద్దనే కొనాలని పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు చెప్పడం సరికాదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు.

## 'మమ్మల్ని తీసుకెళ్లండి'.. ఇరాన్‌లో భయం గుప్పిట్లో భారత విద్యార్థులు



**ఇజ్రాయెల్-ఇరాన్** మధ్య దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్నాయి. పేలుడు శబ్దాలు, సైరన్ల మోతతో ఇరాన్ నిరంతరం అట్టుడుకుతోంది. దాంతో అక్కడున్న భారత విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వీలైనంత త్వరగా తమను తీసుకెళ్లాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నారు 'శుక్రవారం తెల్లవారుజామున భారీ పేలుడు శబ్దాలతో నేను నిద్రలోంచి ఉలిక్కిపడి లేచా. నాతోపాటు చాలామంది బేస్‌మెంట్‌కు పరుగులు తీశాం. అప్పటి నుంచి మాకు నిద్రలేని రాత్రులే మిగిలాయి. ప్రతి రాత్రి పేలుడు శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. మేం ఉంటున్న ప్రాంతానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే పేలుడు సంభవించినట్లు తెలిసింది' అని భారత్‌కు చెందిన మెడిసిన్ విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ చెప్పాడు 22 ఏళ్ల ఇంతిసాల్ టెహ్రాన్‌లోని షాహిద్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. ఆ యూనివర్సిటీలో అతడితోపాటు దాదాపు 350 మంది భారత విద్యార్థులున్నారు. అదేవిధంగా 'ఇక్కడ పరిస్థితి ఏం బాలేదు. రోజూ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. తాగునీటిని కూడా భద్రపర్చుకోవాలని అధికారులు చెబుతున్నారు. వైద్యులుగా మారేందుకు ఇక్కడికి వచ్చాం. కానీ ఇప్పుడు ప్రాణాలు దక్కించుకునేందుకు ప్రయత్నించాల్సి వస్తోంది. మమ్మల్ని కాపాడండి ప్లీజ్' అని మరో విద్యార్థి ఫైజాన్ నబీ ఆవేదన వెలిబుచ్చాడు.ఇలా ఇరాన్‌లో ఉన్న భారత విద్యార్థులు ఎవరిని కదిలించినా తమ భయాల గురించే పంచుకుంటున్నారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. 'ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితిని అక్కడి భారత ఎంబసీ నిరంతరం గమనిస్తోంది. భారత విద్యార్థుల భద్రత కోసం చర్యలు తీసుకుంటోంది. కొంతమంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. కమ్యూనిటీ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం' అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేసింది.పరిస్థితి మరింత తీవ్రంగా మారితే విద్యార్థులను భారత్‌కు తరలిస్తామని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విషయమై ఇప్పటికే ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరిపినట్లు వెల్లడించింది. భారత విద్యార్థుల తరలింపునకు టెహ్రాన్ అంగీకరించినట్లు చెప్పింది. అయితే ప్రస్తుతం గగనతలం మూసినందున.. భూసరిహద్దుల మీదుగా తీసుకెళ్లవచ్చని చెప్పినట్లు తెలిపింది.

# అమెరికాలో కాల్పులు..
## చిన్నారి సహా ముగ్గురు మృతి




**అమెరికా** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్ లో జరిగిన ఈ ఘటనలో ఎనిమిది నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.ఆదివారం రాత్రి వెస్ట్‌ఫెస్ట్ కార్నివాల్‌లో కాల్పులు జరిగినట్లు వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు తెలిపారు. 'సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి' అని పోలీసులు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ఘటనలో 8 నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. మరో ఇద్దరు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ ఇద్దరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాపై అణు బాంబులు వేస్తే ఇజ్రాయెల్‌పై పాక్ ప్రతిదాడి చేస్తుంది : ఇరాన్



**ఇజ్రాయెల్-ఇరాన్** దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే పాకిస్థాన్ రంగంలోకి దిగి ఇజ్రాయెల్‌పై అణుదాడి చేస్తుందని ఇరాన్ పేర్కొంది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడారు. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. కాగా మొహిసిన్ ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో సభ్యుడిగా కూడా ఉన్నారు.టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు.కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికేఅమెరికా ,రష్యా,ఫ్రాన్స్,భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

TO-DAY TELANGANA ఈనాడు తెలంగాణ

# విద్యార్థులకు ఫీజుల్లో రాయితీలు కల్పించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చర్లపల్లి, జూన్ 16 :** కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు ఫీజులలో రాయితీలు కల్పించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి కాలనీల సమాఖ్య ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేటర్, ప్రైవేట్ విద్యాసం స్థల్లో ఫీజులలో రాయితీ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కొరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో కార్మిక, పేద, మధ్య తరగతి కుటుంబాలు అధికంగా ఉన్నాయన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులలో రాయితీలు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, అనిలారెడ్డి, భాగ్యలక్ష్మి, కళావతి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం



**వరంగల్:** తెలంగాణలో నిర్వహించే గోదావరి పుష్కరాలపై కేంద్రప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మంత్రి కొండా సురేఖఆరోపించారు. గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్రప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలను సమానంగా చూడాలని కోరారు. దేవాదాయ శాఖ మంత్రిగా నిధుల కేటాయింపుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాస్తానని తెలిపారు. ఇవాళ(సోమవారం) వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ పర్యటించారు.ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారదాదేవి, మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు.బీఆర్ఎస్ హయాంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తట్టెడు మట్టి కూడా పోయలేదని మంత్రి కొండా సురేఖ చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భూ కబ్జాదారులే గతంలో పరిపాలన చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. పేదల కలలు సాకారం కావాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. ఎందుకంటే




**హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు.సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్‌ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# సర్కార్ బడికి తాళం వేసిన కాంట్రాక్టర్

## బయటే ఉండిపోయిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



**ఖానాపూర్ రూరల్:** సర్కార్ బడికి ఓ కాంట్రాక్టర్ తాళం వేశాడు. తనకు రావాల్సిన రూ.40 లక్షలు ఇచ్చేవరకు తాళం తీసేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నాడు. సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు లోనికి వెళ్లకుండా అడ్డుకున్నాడు. దీంతో చేసేదేమీ లేక వారంతా బయటే ఎదురుచూస్తూ ఉండిపోయారు. ఈ ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రాజురలో చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా రూ.40 పెట్టుబడి పెట్టి పాఠశాల పూర్తి మరమ్మతులు చేయించానని, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించానని సదరు కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ బిల్లులను చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. సరైన సమయంలో బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలయ్యానని తెలిపారు. ఉన్న ఆస్తులను, ఎడ్లు, ట్రాక్టర్లు, అమ్ముకుని ఆ బాకీలు కట్టానని.. ఇంకా కట్టాల్సిన అప్పులు అలాగే ఉన్నాయని చెప్పారు. అప్పులు ఇచ్చిన వాళ్లు వేధిస్తున్నారని.. వెంటనే బిల్లులు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే పాఠశాలకు తాళం వేశానని.. ఇప్పటికీ నా బిల్లులు చెల్లించకపోతే, ఇక్కడే పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. డీఎన్ఏ పరీక్ష ద్వారా 87 మృతదేహాలు గుర్తింపు



**అహ్మదాబాద్**లో ఇటీవలే జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో (%ాశ్రీఖఅవ జత్ఝంష్ట్ర%) మరణించిన వారి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డీఎన్ఏ పరీక్ష ద్వారా ఇప్పటి వరకూ 87 మృతదేహాలను అధికారులు గుర్తించారు. ఇప్పటికే 47 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇక మిగతా గుర్తింపు మృతదేహాలను సైతం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. ఇక ఇదే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ డెడ్ బాడీని అధికారులు డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తించిన విషయం తెలిసిందే. నేడి రూపానీ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరగనున్నాయి.దొరికిన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌ఎయిర్ ఇండియా( విమానానికి చెందిన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ దొరికినట్లు దర్యాప్తు చేపడుతున్నట్లు అధికారులు ధ్రువీకరించారు. విమాన ప్రమాదం ఎందుకు, ఎలా జరిగిందన్న అంశాలను కనుగొనడంలో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ కీలకం కానున్నది.గతవారం ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ ఫ్లైట్ అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో దాదాపు 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరోవైపు విమాన ప్రమాద ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సోలార్ రూఫ్ టాప్‌పై ఏటూరు

## నాగారంలో గ్రామీణ బ్యాంక్ అవగాహన




**ఏటూరు నాగారం, జూన్ 16:** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో సోలార్ రూఫ్ టాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం నాడు బస్టాండ్ సమీపంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం కింద రూ.78వేలు సబ్సిడీ అందించడం జరుగుతుందని సంబంధిత ములుగు ఫీల్డ్ ఆఫీసర్ శిరీష, గ్రామీణ బ్యాంక్ ములుగు బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ వివరించారు.సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే అర్హులైన వారికి బ్యాంక్ ద్వారా రుణం కూడా అందిస్తామని వారు తెలిపారు. లబ్ధిదారుడు 10 శాతం అమౌంట్ చెల్లించాలని, సబ్సిడీ కింద రూ.78వేలు పోగా మిగిలిన సొమ్మును బ్యాంక్ ద్వారా రుణంగా అందిస్తామని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద బ్యాంక్ ద్వారా ఎలా రుణం పొందవచ్చో వారు వివరించారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఉపయోగించుకోవడమే కాకుండా తిరిగి టీజీఎస్పీడీసీఎల్ వారికి విక్రయంచే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. ఆసక్తిగల వారు తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ను సంప్రదించాలని కోరారు.

# కేటీఆర్ విచారణ ఏసీబీ ప్రశ్నలివే



**హైదరాబాద్, జూన్ 16:** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందు విచారణకు హాజరయ్యారు. కేటీఆర్‌ను ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితురాజ్, డీఎస్పీ మాజీద్‌ఖాన్ విచారిస్తున్నారు. దాదాపు మూడు గంటలుగా మాజీ మంత్రి విచారణ కొనసాగుతోంది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నుంచి ఎఫ్ఈవో కంపనీకి బదిలీ అయిన నగదుపై కేటీఆర్‌ను ఏసీబీ ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా క్రిప్టో కరెన్సీ రూపంలో నగదు చెల్లించడంపై ఆరా తీస్తోంది. ఈ ఫార్ములా కేసులో ఆరు ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఏసీబీ గుర్తించింది. 1. ఎలాంటి లాభాపేక్ష లేనప్పుడు ఎఫ్ఈవోకు చెల్లించే చెల్లింపులపై ఎందుకు నిబంధనలు పాటించలేదు. 2. రేస్ నిర్వహణలో త్రైపాక్షిక అగ్రిమెంట్ ఎందుకు జరిగింది. త్రైపాక్షిక అగ్రిమెంట్‌లో ఎస్ నెక్స్ట్ జెన్ కంపనీని ఎందుకు చేర్చారు. 3. ఎస్ నెక్స్ట్ జెన్ రేసింగ్‌లో వారి పాత్ర ఏంటి .. ఎంత ఆదాయం వచ్చింది. 4. కేవలం 2 లక్షలు క్యాపిటల్‌తో ఉన్న ఎస్ నెక్స్ట్ జెన్ కంపెనీకి బాధ్యతలు ఎలా ఇచ్చారు 5. ట్రై పార్టీ అగ్రిమెంట్‌కు నాలుగు నెలల ముందు ఏర్పాటు చేసిన కంపెనీకి బాధ్యతలు ఇవ్వడం వెనుక మతలబు ఏంటి. 6. ఈ కార్ రేసింగ్ నిర్వహణలో ఎస్ నెక్స్ట్ జెన్ చేర్చుకోవడం వలన ఇందులో క్విట్ ప్రోకో లేదా. 7. ఎస్ నెక్స్ట్ జెన్ నుంచి మీ పార్టీ 49 కోట్ల రూపాయలు ఎలక్ట్రోల్ బాండ్ రూపంలో ఎందుకు చెల్లించినట్లు. 8. రూ.49 కోట్లు కూడా ఒక్కోసారి కోటి రూపాయలు ప్రకారం 49 సార్లు ఇవ్వడానికి కారణం ఏంటి. 9. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచాలి అన్నప్పుడు ఎన్నో పేరు ప్రతిష్టలు కలిగిన కంపెనీలు ఉన్నప్పటికీ ఎందుకు ఆ కంపెనీలతో ఒప్పందం కుదరలేదు. 10. మొదటి కార్ రేసింగ్ సమయంలో నష్టం వచ్చిందా లాభం వచ్చిందా అంటూ కేటీఆర్‌పై ఏసీబీ ప్రశ్నల వర్షం కురిపించింది. నిలోఫర్ కేఫ్ మూసివేతమరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఏసీబీ కార్యాలయం వద్దకు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు చేరుకున్నారు. భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావడంతో నిలోఫర్ కేఫ్‌ను పోలీసులు మూసివేయించారు. బీఆర్ఎస్ శ్రేణులను బలవంతంగా తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ క్రమంలో పోలీసులతో గులాబీ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. మరోవైపు ఈరోజు (సోమవారం) మధ్యాహ్నం ఐసీసీసీలో మంత్రివర్గ సమావేశం జరుగనుంది. ఈ క్రమంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద పోలీసులు ఆంక్షలు విధించారు.

# ఆర్టీసీ బస్సులు గ్రామంలో ఆపడం లేదని మహిళలు నిరసన



**కథలాపూర్, జోన్ 16 :** కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామానికి చెందిన మహిళలు తమ గ్రామంలో ఆర్టీసీ బస్సును ఆపడం లేదంటూ సోమవారం ఉదయం నిరసన తెలిపారు. కోరుట్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులు గంబిర్పూర్ గ్రామానికి వెళ్లి తిరిగి కోరుట్ల కు వస్తున్న సమయంలో తండ్రియల గ్రామంలో బస్సులో గత నాలుగు రోజులుగా ఆపడం లేదంటూ మహిళలు ఆర్టీసీ బస్సు వద్ద నిరసన తెలిపారు.వారం రోజుల క్రితం కోరుట్ల డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చామని అయినా కూడా అధికారులు మా గ్రామాన్ని పట్టించుకోవడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, కళాశాలలో ప్రారంభమైన వేల మా గ్రామం నుండి వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు అవుతాయని తప్పకుండా తండ్రియాల గ్రామంలో బస్సులు ఆపాలంటూ మహిళలు కోరుతున్నారు.

# గోడలు దూకేందుకు బీజేపీ నేతల యత్నం.. జీహెచ్ఎంసీ వద్ద టెన్షన్ టెన్షన్




**హైదరాబాద్, జూన్ 16:** నగరంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేపీఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు.తో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పోరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు.ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు. తప్పకుండా బల్దియా కమిషనర్‌ను కలుస్తామని.. తమను లోపలికి పంపించకపోతే కమిషనర్ బయటకు వచ్చే వరకు ఇక్కడే ఉండి ఆందోళన చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

# భవన నిర్మాణ సంక్షేమ మండలిని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టొద్దు’




**రంగారెడ్డి** భవన నిర్మాణ సంక్షేమ మండలిని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టవద్దని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సమస్యపై మంగళవారం జరిపే ఛలో కార్మిక భవన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, భవన నిర్మాణ సంఘం నాయకులు ఏసు రత్నం, శ్రీనివాస్, హరినాథ్ రావ్, బాలాజీ, జంబు, ముసలయ్య, రాములు, ఆశయ్య,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# కోకాపేటలోని పబ్‌లో దాడులు.. ఇద్దరికి గంజాయి పాజిటివ్




**హైదరాబాద్, జూన్ 16:** రాష్ట్రంలోని పలు పబ్‌లపై ఎస్‌ఓటీ పోలీసులు వరుసగా దాడులు నిర్వహిస్తున్నారు. తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నారన్న సమాచారంతో పలు పబ్‌లో ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్‌ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హెూల్, మై క్యాప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్‌ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్లాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్‌వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్టులు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్లాట్ హౌస్ పబ్ డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపిన దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూర్ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌తో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని, భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా ఈ దందాను నిర్వహిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసులు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్, గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.

# ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి. ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్‌ఎన్‌జీ ముడి చమురుకు





సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్‌ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6–7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022–25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్‌ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్‌ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్–ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్‌ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్‌ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980–88 వరకు జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి.

# పవన శక్తిని ఒడిసిపట్టాలి

ప్రపంచ పవన శక్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏట 15 జూన్ రోజున ప్రపంచ పవన దినం లేదా వరల్డ్/గ్లోబల్ విండ్ డే నిర్వహిస్తూ యువత, పౌర సమాజానికి పర్యావరణ హితమైన పవన శక్తి ప్రాధాన్యాలను, దాని ప్రయోజనాలను వివరించుట జరుగుతుంది. సంప్రదాయేతర తరగని పునరుత్పత్తి చేయగల శక్తి వనరుల్లో సౌరశక్తి తర్వాత రెండవ ప్రధానమైనదిగా పవన శక్తికి గుర్తింపు ఉన్నది. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణహిత శక్తిని ఉత్పత్తి చేయడానికి దేశవ్యాప్తంగా సహజంగా వీస్తున్న పవనాల్లో దాగిన అపార శక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చడానికి ట్బన్లను వినియోగిస్తారు. ఈ ట్బన్లు గవీస్తున్న గాలిలో దాగిన గతిశక్తిని యాంత్రిక శక్తిగా మార్చడం, తర్వాత విద్యుచ్ఛక్తిగా మార్చడం జరుగుతోంది. ఆన్షోర్, ఆఫ్షోర్ పవన శక్తులను ఒడిసిపట్టి, ఆరోగ్యకర పనరుత్పత్తి శక్తిని ఉత్పత్తినచేయడం నేటి కనీస అవసరంగా మారుతోంది. ప్రపంచ దేశాల్లో చైనా, యూఎస్, జర్మనీ, భారత్ లాంటి దేశాలు పవన శక్తి వినియోగంలో ముందున్నాయి. యూరోప్లో వినియోగిస్తున్న మొత్తం శక్తిలో 20 శాతం పవన శక్తి ఉండడం హర్షదాయకం. తీరప్రాంతాలు, గాలి వీచే మైదాన ప్రాంతాలు అధికంగా ఉన్న భారత్ నాలుగవ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న భారతంలో గుజరాత్, తమిళ నాడు, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలు పవన శక్తి పరిశ్రమలో ముందు ఉన్నాయి. తెలంగాణలో దాదాపు 130 మెగావాట్లకు పైగా పవనశక్తి ఉత్పత్తి కావడం, రానున్న రోజుల్లో మరింత పెంచే ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేశ పవన శక్తిలో 40 శాతం వరకు తమిళ నాడు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నది. 2025 తొలి త్రైమాసికంలో 50,000 మెగావాట్ల పవనశక్తి ఉత్పత్తికి నిర్మాణాలు జరిగాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా పునరుత్పత్తి పవన శక్తిని ఒడిసిపట్టడం మన తక్షణ కర్తవ్యం అని భావించాలి.ప్రపంచ పవన దినోత్సవ వేదికగా పవన శక్తి పట్ల



అవగాహన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతికి దోహదపడడం, పవనాల నుంచి చవకైన విద్యుచ్ఛక్తిని తయారు చేయడం, పవన శక్తి వినియోగం పట్ల ప్రభుత్వ పాలసీలు రచించడం/అమలు చేయడం జరుగుతుంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పవనశక్తి రంగంలో 3.7 లక్షల ఉద్యోగులు పని చేస్తుండగా, 2030 నాటికి వీరి సంఖ్య 6 లక్షలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పవనశక్తి ఉత్పత్తిని క్రమంగా పెంచడానికి పలు దేశాలు కార్యాచరణను సిద్ధం చే యడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం కొనసాగుతున్నది. గృహాల్లో వెలుగు లు నింపడం, పరిశ్రమల్లో యంత్రా లు కదలడానికి పవనశక్తిని వినియోగిస్తున్నాం. కొండలు, పర్వతాలు, స ముద్రాలు, తీరప్రాంతాల్లో పవనశక్తిని ఒడిసిపట్ట వచ్చని గమనించాలి. పవనశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వాలి. నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తరగని శక్తి వనరులను ఆశ్రయించాల్సిందే. పవనశక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న భారతం రానున్న రోజుల్లో పవనశక్తి ఉత్పత్తిని పెంచుతూ ప్రపంచ పవనశక్తి దేశంగా పేరు తెచ్చుకోవాలి, పర్యావరణాన్ని పరిరక్షిణచుకోవాలి. భవిష్యత్తు శక్తి భద్రతలో పవనశక్తి పాత్ర విశిష్టమైనదని తెలుసుకోవాలి. మెయింటెనెన్స్ ఖర్చులు అతి తక్కువగా ఉన్న పవనశక్తి రంగం రానున్న రోజుల్లో మన దేశంలో మరింత పుంజుకోవాలని కోరుకుందాం.

(ప్రపంచ పవన దినోత్సవం సందర్భంగా)

– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి



## ఉదయానే ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగితే..?

వెల్లుల్లి అందరి వంటింట్లో ఉంటుంది. దీనిని వంటలో వాడుతారు. వెల్లుల్లి లేనిదే వంట పూర్తి చేయలేము. చేసుకునే వంటకు మంచి రుచి, వాసన ఇస్తుంది వెల్లుల్లి. అంతేకాకుండా దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఆయుర్వేద వైద్యంలో వెల్లుల్లిని బాగా వాడేవారు. ప్రధానంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో వెల్లిన నీరు తాగితే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఖాళీ కడుపుతో వెల్లుల్లి నీరు తాగితే కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీని కారణంగానే ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడుతాయి. చర్మాని మెరిసేలా చేస్తుంది. శరీరంపై వచ్చే ముడతలు వృద్ధాప్య ఛాయాలు తక్కువగా కనిపించేలా చేస్తుంది. అంతేకాకుండా వెల్లుల్లి తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు వెల్లుల్లి నీరును తీసుకుంటే చాలా మంచిది. వెల్లుల్లి నీరు శరీరంలో మెట బాలిజాన్ని వేగంగా పనిచేస్తుంది. దీంతో శరీర కొవ్వు త్వరగా కరుగుతుంది. దీని వాడకం ఆకలిని కూడా తగ్గిస్తుంది. వెల్లుల్లి నీరు పేగులోని వ్యర్థాలను తొలగిస్తుంది.

# పఠనాసక్తిని పాదుగొలిపే డిజిటల్ లైబ్రరీ

భారత ప్రభుత్వం పాఠశాల విద్యా మరియు సాక్షరత విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించిన రాష్ట్రీయ ఇ–పుస్తకాలయం (జాతీయ డిజిటల్ లైబ్రరీ) అనేది దేశంలోని విద్యార్థులు, పిల్లలు, యువతలో పఠనపు అలవాట్లను పెంపొందించేందుకు తీసుకువచ్చిన వినూత్న కార్యక్రమం. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా (ఎన్‌బిటి ఇండియా) ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ డిజిటల్ గ్రంథాలయం, భారతదేశంలోని ప్రతీ పౌరుడికి ఉచితంగా నాణ్యమైన, సమగ్రమైన విజ్ఞానాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఎన్‌డిఎల్ఐ వేదికగా దశల వారీగా 10 కోట్లకు పైగా పుస్తకాలు, రచనలు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం కేవలం సమాచారాన్ని అందుబాటులో ఉంచడమే కాకుండా, ప్రత్యేకించి పిల్లలు, విద్యార్థులు, యువతలో చదవడం పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారి జ్ఞానాన్ని విస్తృతం చేయడం. ఈ డిజిటల్ లైబ్రరీ వివిధ రకాలైన కథలు, విజ్ఞాన వనరులు, సాహిత్యం మరియు అకాడెమిక్ కాని పుస్తకాలను జాతీయ స్థాయిలో సేకరించి, వాటిని డిజిటల్ రూపంలో అందిస్తుంది. ఇది ఆధునిక విద్యకు ఒక కొత్త మార్గాన్ని సుగమం చేస్తూ, జ్ఞాన సముపార్జనకు సరిహద్దులు లేవని నిరూపిస్తుంది. ఈ మహత్తర ప్రాజెక్ట్‌ను నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా (ఎన్‌బిటి), విద్యా మంత్రిత్వ శాఖ తన మార్గదర్శకత్వంలో అభివృద్ధి చే సింది. రాష్ట్రీయ ఇ–పుస్తకాలయం పిల్లలలో పఠనాభిరుచిని పెంపొందించడమే కాకుండా, భారతదేశం యొక్క గొప్ప సంస్కృతి, చరిత్ర, మరియు వైజ్ఞానిక ప్రగతి పట్ల లోతైన అవగాహన కల్పించడానికి నిరంతరం కృషి చేస్తుంది. 'మీ గ్రంథాలయం మీ జేబులో' అనే ఆకర్షణీయమైన భావనతో, ఇది భౌగోళిక, భాషా, ఆర్థిక అడ్డంకులను సమర్థవంతంగా తొలగిస్తుంది. తద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి సమానమైన విద్యా అవకాశాలను కల్పిస్తుంది. ఈ లైబ్రరీలో కథలు, కవితలు, జీవిత చరిత్రలు, శాస్త్రీయ గ్రంథాలు, కామిక్స్, నవలలు, మైథాలజీ, ఆరోగ్యం, యోగా, ఆయుర్వేదం, మనస్తత్వశాస్త్రం, రాజకీయాలు, కంప్యూటర్ టెక్నాలజీ వంటి 1,000కు పైగా విభిన్న విషయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేకంగా, భారతీయ సంస్కృతి, చరిత్ర, వివిధ భాషలు (హిందీ, తెలుగు, బెంగాలీ, సంస్కృతం, మరాఠీ మొదలైనవి)పై అపారమైన పుస్తకాలు ఉన్నాయి.



అంతేకాకుండా, మతపరమైన గ్రంథాలు (హిందూ, బౌద్ధ, జైన, ఇస్లాం, క్రైస్తవ) కూడా విరివిగా అందుబాటులో ఉన్నాయి. ఈ వనరులు పిల్లలలో నైపుణ్యాలు, సామాజిక విలువలు, సమయ పాలన, మానవత్వం వంటి ఉత్తమ గుణాలను పెంపొందిస్తాయి. ప్రతి విద్యా సంస్థలో గ్రంథపాలకులు (లైబ్రేరియన్లు) ఈ డిజిటల్ వనరులను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహించాలి. ఇది డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించి, విద్యను మరింత సులభతరం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు మౌలిక వనరుల కొరతతో విద్యలో వెనుకబడతారు. రాష్ట్రీయ ఇ–పుస్తకాలయం వంటి డిజిటల్ వేదికలు వారికీ ఇంటి నుండే ఉచితంగా పుస్తకాలు చదివే అవకాశం కల్పిస్తాయి. మొబైల్, ట్యాబ్లెట్, కంప్యూటర్ వంటి సాధనాల ద్వారా విద్యార్థులు ఎన్నో కథలు, విజ్ఞాన వనరులు, పోటీలకు అనుగుణమైన పాఠ్యాంశాలు చదవొచ్చు. ఇది పఠన శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారిలో విజ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తుంది.

## బీసీసీఐపై తీవ్ర ఆరోపణలు చేసిన

# యువీ తండ్రి యోగరాజ్ సింగ్

భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. 2011లో భారత జట్టు ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, నాటి బీసీసీఐ సెలెక్టర్లు పలువురు సీనియర్ ఆటగాళ్ల కెరీర్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. ఇటీవల ఓ క్రీడా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2011-12 సంవత్సరాల్లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనలలో భారత జట్టు ఘోరంగా విఫలమైన అనంతరం, ఏకంగా ఏడుగురు కీలక ఆటగాళ్లను పాతాళంలోకి తొక్కేశారని యోగరాజ్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు."ఎలాంటి కారణం లేకుండా మీరు ఆ కుర్రాళ్లను నాశనం చేశారు," అంటూ యోగరాజ్ సింగ్ ఆనాటి సెలెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో కీలక సభ్యులైన గౌతమ్ గంభీర్, యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్, మహమ్మద్ కైఫ్, వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్ వంటి వారిని క్రమంగా పక్కన పెట్టారని ఆయన ఆరోపించారు. రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ ఆ తర్వాత టెస్ట్




క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించగా, మిగిలిన ఆటగాళ్లను అన్ని ఫార్మాట్ల నుంచి దశలవారీగా తప్పించారని, 2015 ప్రపంచ కప్ ప్రణాళికల్లో వారికి చోటు దక్కకుండా చేశారని యోగరాజ్ సింగ్ గుర్తు చేశారు.ఆ సమయంలో ఎంఎస్ ధోనీ కెప్టెన్సీ చుట్టూ నెలకొన్న గందరగోళాన్ని కూడా యోగరాజ్ సింగ్ ప్రస్తావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు 0-4 తేడాతో వైట్‌వాష్ అయిన తర్వాత, మాజీ క్రికెటర్ మొహిందర్ అమర్నాథ్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ధోనీని కెప్టెన్సీ నుంచి తొలగించాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. అయితే, అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు ఎన్. శ్రీనివాసన్ జోక్యం చేసుకుని ఆ నిర్ణయాన్ని అడ్డుకున్నారని యోగరాజ్ సింగ్ ఆరోపించారు.గతంలో, 2012లో సీఎన్ఎన్-ఐబీఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మొహిందర్ అమర్నాథ్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. సెలెక్టర్లను స్వతంత్రంగా పనిచేయనివ్వడం లేదని, భారత క్రికెట్ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ తమకు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు యోగరాజ్ గుర్తు చేశారు. అంతర్గత ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, ధోనీ 2014 చివరి వరకు టెస్టుల్లో కెప్టెన్‌గా కొనసాగాడు. ఆ తర్వాత 2017 జనవరి వరకు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో జట్టును నడిపించాడు. అనంతరం విరాట్ కోహ్లీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు.



## వైజాగ్ లో టీమిండియా మ్యాచ్.. కివీస్ తో తలపడనున్న భారత్

ఆంధ్రప్రదేశ్ లోని క్రికెట్ అభిమానులకు, ముఖ్యంగా విశాఖపట్నం వాసులకు శుభవార్త.. త్వరలో విశాఖలో టీమిండియా మ్యాచ్ జరగనుంది. వచ్చే ఏడాది ప్రారంభంలో న్యూజిలాండ్ తో టీ20 సిరీస్ జరగనుంది. ఐదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో నాలుగవ టీ20 మ్యాచ్ కు విశాఖపట్నం వేదిక కానున్నట్లు సమాచారం.2026 జనవరి 21 నుంచి జనవరి 31 వరకు భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో భాగంగా నాలుగవ టీ20 మ్యాచ్‌ను జనవరి 28న విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. దీంతో స్థానిక క్రికెట్ ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా హైదరాబాద్ లేదా వైజాగ్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌లు పెద్దగా జరగకపోవడం, కేవలం ఐపీఎల్ మ్యాచ్‌లకే పరిమితం కావడంతో ఈ వార్త ప్రాధాన్యతను సంతరించుకుంది.అయితే, ఈ సిరీస్ కు సంబంధించిన మ్యాచ్‌ల వేదికల్లో హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి చోటు దక్కలేదని తెలుస్తోంది. కేవలం విశాఖపట్నంలో మాత్రమే ఒక టీ20 మ్యాచ్ జరగనుండగా, మిగిలిన నాలుగు మ్యాచ్‌లను నాగ్‌పూర్, రాయ్‌పూర్, గువహటి మరియు తిరువనంతపురం నగరాల్లో నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ వార్తల నేపథ్యంలో, మ్యాచ్ టికెట్ల కోసం ఇప్పటినుంచే సిద్ధం కావాలంటూ కొందరు అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.




## పీడకలలా అరంగేట్రం.. 4 ఓవర్లలో 81 పరుగులు.. ఐర్లాండ్ బౌలర్ చెత్త రికార్డు!

ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ లియామ్ మెక్కార్తీ నిన్న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అయితే, ఈ అరంగేట్ర మ్యాచ్ అతనికి పీడకలను మిగిల్చింది. ఐర్లాండ్‌లోని బ్రెడీలో జరిగిన ఈ మ్యాచ్‌లో అతను వేసిన నాలుగు ఓవర్ల కోటాలో ఏకంగా 81 పరుగులు ఇచ్చాడు. దీంతో టీ20లలో అత్యధిక పరుగులు సమర్పించుకున్న రెండో బౌలర్‌గా లియామ్ అవాంఛిత రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ జాబితాలో గాంబియాకు చెందిన మూసా జోబర్తే 93 రన్స్‌తో టాప్‌లో ఉన్నాడు. జింబాబ్వేపై అతడు ఈ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అతని తర్వాత ఇప్పుడు లియామ్ రెండో స్థానాన్ని ఆక్రమించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. దాంతో బ్యాటింగ్‌కి దిగిన కరేబియన్ జట్టు అరంగేట్ర బౌలర్ అయిన లియామ్ మెక్కార్తీ బౌలింగ్‌లో భారీగా పరుగులు రాబట్టుకుంది. వెస్టిండీస్ ఇన్నింగ్స్ ఐదవ ఓవర్‌లో అతడు బౌలింగ్‌కు దిగాడు. తొలి ఓవర్‌లోనే ఏకంగా 21 పరుగులు సమర్పించుకున్నాడు.

ఆ తర్వాత తన రెండవ ఓవర్ వేసిన లియామ్.. అందులో 24 పరుగులు ఇచ్చాడు. విండీస్ బ్యాటర్ లూయిస్ మొదటి నాలుగు బంతుల్లో 6, 4, 4, 4 పరుగులు సాధించాడు. అనంతరం హెూప్ చివరి బంతికి మరో సిక్సర్ బాదడంతో మొత్తం 24 రన్స్ వచ్చాయి. ఇక, మూడో ఓవర్‌లో 18 రన్స్ ఇచ్చిన లియామ్... నాలుగో ఓవర్‌లోనూ సేమ్ సీన్ రిపీట్ అయింది. ఆఖరి ఓవర్‌లో కూడా 18 పరుగులు సమర్పించుకుని, మొత్తంగా తన నాలుగు ఓవర్ల కోటాలో 81 రన్స్ ఇచ్చాడు. దీంతో విండీస్ జట్టు తొలుత నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోర్ చేసింది. 257 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన ఐర్లాండ్ నిర్ణీత ఓవర్లలో 194 పరుగులకే పరిమితమైంది. దీంతో కరేబియన్ జట్టు 62 పరుగుల తేడాతో బంపర్ విక్టరీ నమోదు చేసింది.

## నన్ను రిటైర్ అవ్వమన్నాడు.. కరుణ్ నాయర్ సంచలన వ్యాఖ్యలు!



భారత జట్టులో చోటు దక్కించుకోవడం కంటే కూడా రీఎంట్రీ ఇవ్వడం చాలా కష్టం. ఎందుకంటే ఎక్కువగా విఫలమైన ఆటగాళ్లే జట్టుకు దూరమవుతారు. వాళ్ల మీద ఫెయిల్యూర్ స్టాంప్ పడిపోతుంది. అలాంటి వాళ్లు తిరిగి టీమిండియాలోకి కమ్‌బ్యాక్ ఇవ్వడం అంత ఈజీ కాదు. బెస్ట్ పెర్ఫార్మెన్స్‌లు ఇస్తూ చాన్నాళ్ల పాటు వేచిచూడక తప్పదు. తీవ్రపోటీని తట్టుకొని అద్భుతంగా రాణించగలగాలి. దీనికి తోడు అదృష్టం కూడా తోడవ్వాలి లేదంటే రీఎంట్రీ కష్టమే. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ విషయంలోనూ ఇదే జరిగింది. ట్రిపుల్ సెంచరీ కొట్టాక టీమిండియాకు దూరమైన అతడు.. ఎట్టకేలకు 8 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్ సిరీస్‌తో కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ తరుణంలో ఓ భారత స్టార్ తనను రిటైర్ అవ్వమన్నాడంటూ అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'ఓ టీమిండియా క్రికెటర్ నన్ను పిలిచాడు. నువ్వు రిటైర్ అయిపో అని సలహా ఇచ్చాడు. ప్రపంచవ్యాప్తంగా అనేక క్రికెట్ లీగ్స్ జరుగుతున్నాయి. కాబట్టి రిటైర్ అయ్యాక వాటిల్లో ఆడితే నీకు బాగా డబ్బు వస్తుందని సూచించాడు' అని కరుణ్ నాయర్ రివీల్ చేశాడు. ఆ క్రికెటర్ సలహా విని రిటైర్‌మెంట్ తీసుకోవడం పెద్ద విషయం కాదని.. కానీ తనకు డబ్బుల కంటే సవాళ్లను ఎదుర్కోవడమే చాలా ఇష్టమని చెప్పుకొచ్చాడు. ఎప్పటికైనా భారత జట్టుకు తిరిగి ఆడాలనే కోరికతోనే ఇన్నాళ్లూ దేశవాళీ క్రికెట్‌లో కొనసాగానని నాయర్ పేర్కొన్నాడు.

## మహిళల వరల్డ్ కప్ లో భారత్ వర్సెస్ పాకిస్థాన్..

### అక్టోబర్ 5న కొలంబో వేదికగా ఈ హై-వోల్టేజ్ మ్యాచ్




పుష్కర కాలం తర్వాత భారత్ మహిళల వన్డే ప్రపంచ కప్‌కు ఈ ఏడాది మనదేశం ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమవుతుంది. భారత్ చివరిసారిగా ఈ ఈవెంట్‌కు 2013లో ఆతిథ్యం ఇచ్చింది. ఇక, ఇండియా ఆతిథ్యం ఇస్తున్న ఈ ఐసీసీ టోర్నీలో దాయాదుల పోరు ప్రత్యేక ఆకర్షణ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుంది అని ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, తాజాగా ఐసీసీ ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరిగే వేదిక, తేదీని ప్రకటించింది. అక్టోబర్ 5న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో దాయాదుల పోరు జరగనుంది. కాగా, బీసీసీఐ, పీసీబీ మధ్య హైబ్రిడ్ హెూస్టింగ్ ఒప్పందంలో భాగంగా పాక్ తన అన్ని మ్యాచ్‌లను కొలంబోలో ఆడుతుంది. భారత్ ఆడే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా.. భారత్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 30న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో శ్రీలంకతో ఆడనుంది. ఆ తర్వాత అక్టోబర్ 5న కొలంబో వేదికగా పాక్‌తో ఆడుతుంది. అనంతరం అక్టోబర్ 9న విశాఖపట్నంలో దక్షిణాఫ్రికాతో భారత్ తలపడుతుంది. ఆ తర్వాత వరుసగా అక్టోబర్ 12న ఇదే వేదికలో ఆస్ట్రేలియాతో, అక్టోబర్ 19న ఇండోర్‌లో ఇంగ్లాండ్‌తో, అక్టోబర్ 23న గౌహతిలో న్యూజిలాండ్‌తో, అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో లీగ్ స్టేజీని ముగించనుంది. టోర్నమెంట్ ఫార్మాట్, వేదికలు బెంగళూరు, ఇండోర్, గువహతి, విశాఖపట్నం, కొలంబో ఈ ఐదు వేదికలలో మొత్తం 28 లీగ్ మ్యాచ్‌లు, మూడు నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి.

## అద్భుత శతకంతో అదరగొట్టిన శార్దూల్ ఠాకూర్



ఇంగ్లండ్‌తో కీలకమైన టెస్ట్ సిరీస్‌కు ముందు భారత ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. బెకెన్‌హామ్‌లో నిన్న జరిగిన ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌లో శార్దూల్ అజేయ శతకంతో చెలరేగాడు. కేవలం 68 బంతుల్లోనే 122 పరుగులు బాదాడు. తద్వారా తానెంతటి కీలక ఆటగాడో మరోసారి నిరూపించుకున్నాడు. 2023 తర్వాత టెస్ట్ క్రికెట్‌కు దూరంగా ఉన్న శార్దూల్.. ఈ ప్రదర్శనతో తిరిగి జట్టులో స్థానం కోసం గట్టి పోటీనిస్తున్నాడు.ఈ మ్యాచ్‌లో భారత ప్రధాన జట్టు, ఇండియా-ఏ టీమ్ తలపడ్డాయి. ఇండియా-ఏ తరఫున బరిలోకి దిగిన శార్దూల్.. మూడో రోజు ఆటను 19 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ప్రారంభించాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడి, వేగంగా పరుగులు సాధించాడు. జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ వంటి స్టార్ పేసర్లున్న నాణ్యమైన బౌలింగ్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొని పవర్ హిట్టింగ్, నాణ్యమైన క్రికెట్ షాట్లతో సెంచరీ పూర్తి చేశాడు. ఇక, ఇదే మ్యాచ్‌లో రెండో రోజు సర్ఫరాజ్ ఖాన్ కూడా కేవలం 76 బంతుల్లో 101 పరుగులు చేసి భారత శిబిరంలో ఉత్సాహాన్ని నింపాడు. నాలుగు రోజుల పాటు జరగాల్సిన ఈ ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌ను జట్టు యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు మూడో రోజే ముగించారు. జూన్ 20న లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ముందు ఆటగాళ్లకు కాస్త విశ్రాంతి లభించనుంది. కొత్త సారథి శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో తలపడనుంది.

# 'రాజాసాబ్' టీజర్ వచ్చేసింది..

## వింటేజ్ ప్రభాస్ లుక్‌కి అభిమానులు ఫిదా!



అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన డార్లింగ్ ప్రభాస్ 'రాజాసాబ్' మూవీ టీజర్ విడుదలైంది. క్రేజీ డైరెక్టర్ మారుతి, ప్రభాస్ కాంబినేషన్ లో వస్తున్న కామెడీ హారర్ జోనర్ సినిమా ఇది. టీజర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్ హైలైట్ అని చెప్పాలి. టీజర్‌లో వింటేజ్ ప్రభాస్ లుక్‌కి అభిమానులు ఫిదా అవుతున్నారు. నవ్వు తెప్పించే డైలాగ్స్, హారర్ ఎలివేషన్స్‌తో టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రెబల్ స్టార్ సరసన కథానాయికలుగా నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు. 'సలార్', 'కల్కి ఏడీ 2898' వంటి వరుస హిట్ల తర్వాత ప్రభాస్ నటించిన మూవీ కావడంతో 'రాజాసాబ్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక, తాజాగా విడుదలైన టీజర్ చూస్తుంటే.. ఆ అంచనాలను అందుకునేలానే ఉంది. తమన్ మ్యూజిక్ ఈ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్ అని చెప్పాలి. టీజర్‌లో హారర్ ఎలివేషన్స్ సీన్లకు అదిరిపోయే బీజీఎం ఇచ్చారు తమన్. థియేటర్లలో ఇది మరింత ప్రత్యేకంగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. డిసెంబర్ 5న 'రాజాసాబ్' ప్రేక్షకుల ముందుకు రానుంది.


# 500 రూపాయలతో ముంబైలో దిగిన దిశాపటానీ!




'లోఫర్' తో టాలీవుడ్ కి పరిచయమైన దిశాపటానీ జర్నీ తెలిసిందే. నటిగానూ ఇదే తొలి చిత్రం కావడంతో? చాలా ఆశలతో లాంచ్ అయింది గానీ...అటుపై తెలుగులో ఛాన్సులందుకోలేకపోయింది. కానీ బాలీవుడ్ లో మాత్రం బిజీ అయింది. అందం..అభినయానికి హిందీ పరిశ్రమ ప్రోత్సహించడంతో అవకాశాలు అందుకుంటుంది. 'కల్కి 2898' లో నూ అమ్మడు నటించిన సంగతి తెలిసిందే. సినిమాలో దిశా పటానీ కీలక పాత్రలో అలరించింది. తమిళ్ లోనూ కొన్ని సినిమాలు చేసింది. కానీ అక్కడా కలిసి రాలేదు. 'కంగువ'లో ఈ భామనే నటించింది. కానీ ఫలితం నిరాశపరిచిన సంగతి తెలిసిందే. తాజాగా దిశా పటానీ ముంబైకి ఎలా ల్యాండ్ అయిందన్న విషయాన్ని రివీల్ చేసింది. 'చేతిలో 500 రూపాయలతో ముంబైలో దిగాను. అలాగే ఆడిషన్లకు వెళ్లేదాన్ని. ఎక్కువగా టీవీ వాణిజ్య ప్రకటనల కోసం వెళ్లాను. ఈ క్రమంలోనే ఓ సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. అదే నా మొదటి చిత్రం. కానీ ఆ సినిమా ప్రారంభం కావడానికి ముందే నన్ను తొలగించారు. నా స్థానంలో మరో నటిని తీసుకున్నారు. ఈ విషయంలో నేనేం బాధపడలేదు. కానీ ప్రతీది జరగడానికి ఓ కారణం ఉంటుంది. తిరస్కరణలు నన్ను మరింత రాటు దేలేలా చేసాయి. ఈ దశలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. అయినా ఏ నాడు వెనక్కి తగ్గలేదు. పని చేసుకుంటూ వెళ్లడమే నేర్చుకున్నాను. అదే నాకు గొప్ప కెరీర్ ను అందించింది. ఈ క్రమంలో అవమానాలు.. హేళనలు సహజం. వాటిని పట్టిం చుకు ంటే జీవితంలో ముందుకెళ్లలేం ' అని తెలిపింది. దిశా పటానీ కుంగ్ పూ యోగా అనే చైనా చిత్రం లోనూ నటించింది. ఇందులో జాకీ చాన్ నటించారు.

# అఖిల్ లెనిన్ లో ఊహించని సర్ ప్రైజ్..?

అక్కినేని అఖిల్ ఏజెంట్ తర్వాత లెనిన్ సినిమాతో వస్తున్నాడని తెలిసిందే. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ మూవీస్ కలిసి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మురళి కిషోర్ డైరెక్ట్ చేస్తున్నాడు. కిరణ్ అబ్బవరం తో వినరో భాగ్యము విష్ణు కథ తీసి సక్సెస్ అందుకున్న మురళి కిషోర్ నెక్స్ట్ ఛాన్స్ కి కాస్త టైం తీసుకున్నా ఈసారి మరింత క్రేజీ సినిమాతో రాబోతున్నాడని అర్థమవుతుంది. అఖిల్ సినిమాపై రకరకాల రూమర్స్ వచ్చాయి. ఏజెంట్ తర్వాత రెండేళ్లు అఖిల్ ఖాళీగా ఉన్నాడు. ఐతే అఖిల్ సినిమా అప్డేట్ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కి లెనిన్ అంటూ వచ్చిన టీజర్ సూపర్ బజ్ ఏర్పరచుకుంది. ఫస్ట్ లుక్ టీజర్ తోనే సినిమాపై ఒక ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. ఐతే ఈ సినిమా నిర్మాణంలో కింగ్ నాగార్జున కూడా భాగం అవుతున్నారు. అఖిల్ కి ఎలాగైనా ఒక సూపర్ హిట్ ఇవ్వాలనే ఆలోచనతో నాగార్జున ఈ సినిమా నిర్మాణంలో భాగమయ్యారని తెలుస్తుంది. ఐతే కేవలం నిర్మంచడమే కాదు నాగర్జున అఖిల్ లెనిన్ ఒక సర్ ప్రైజ్ క్యామియో కూడా చేస్తారంటూ టాక్ వినబడుతుంది. నాగార్జున సినిమాల్లో అఖిల్ క్యామియో తెలిసిందే. అఖిల్ తొలిసారి స్క్రీన్ మీద కనిపించింది మనం సినిమాలోనే. ఇక ఆ తర్వాత మళ్లీ ఇద్దరు కలిసి తెర మీద కనిపించలేదు. నాగార్జున, అఖిల్ మల్టీస్టారర్ కథలు వెతుకుతున్నా ఏది అంతగా నచ్చట్లేదు అందుకే అఖిల్ చేస్తున్న లెనిన్ లో ఈసారి నాగార్జున క్యామియో రోల్ చేస్తున్నారని తెలుస్తుంది. అదే నిజం అయితే అఖిల్ సినిమాకు సూపర్ బూస్ట్ వస్తుందని చెప్పొచ్చు. అక్కినేని హీరోల్లో నాగ చైతన్య తనకు సూటయ్యే కథలు చేస్తూ కెరీర్ నడిపిస్తున్నాడు. అఖిల్ కూడా ఏజెంట్ తర్వాత నిరీక్షణకు బ్రేక్ ఇచ్చి లెనిన్ తో వస్తున్నాడు. నాగార్జున కూడా సినిమాలో కనిపిస్తే సినిమాకు మరింత క్రేజ్ ఉంటుంది. మరి లెనిన్ లో కింగ్ ఉన్నాడా లేడా అన్నది త్వరలో తెలుస్తుంది. అఖిల్ ఈ సినిమా తర్వాత ఏమాత్రం లేట్ చేయకుండా మరో సినిమా చేసేలా ప్లాన్ చేస్తున్నాడు. హొంబలె ప్రొడక్షన్స్, యువి క్రియేషన్స్ అఖిల్ తో సినిమాలు చేసేందుకు రెడీగా ఉన్నట్టు టాక్. ఐతే ఆ బ్యానర్ లు చేసే సినిమాలు పాన్ ఇండియా ప్రాజెక్ట్ లు అని తెలుస్తుంది. మరి అఖిల్ నెక్స్ట్ సినిమాల అప్డేట్ బయటకు రావాల్సి ఉంది.







# 'మహానటి'తో సుహాస్ చిత్రం..

రొటీన్ సినిమాలు కాకుండా.. వైవిధ్యమైన సినిమాలు ఎంపిక చేసుకుంటూ.. కెరీర్‌లో ముందుకెళ్తుంది నటి కీర్తి సురేష్ ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'ఉప్పు కప్పురంబు'. ఈ సినిమాలో సుహాస్ హీరోగా నటిస్తున్నాడు. ఐవి శశి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని ఎల్లనార్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధిక లావు నిర్మించారు. సినిమా బండి ఫేమ్ వసంత్ మురళీకృష్ణ కథను అందించారు.ఒక గ్రామం అసాధారణమైన సంక్షోభాన్ని ఎదుర్కోవడం.. అక్కడి ప్రజలు దానిని ఎలా పరిష్కరించుకుంటారు.. కీర్తికి ఆ గ్రామానికి ఉన్న సంబంధం ఏంటి అనే కథనంతో ఈ సినిమా తెరకెక్కినట్టు తెలుస్తోంది. అమెజాన్ ప్రైమ్ ఒరిజినల్ మూవీగా ఇది సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ తేదీని చిత్ర యూనిట్ వెల్లడించింది. జూలై 4వ తేదీన ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇందుకు సంబంధించి ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.



# రామ్, ఉపేంద్రపై కీలక సన్నివేశాలు

%ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన సూపర్ స్టార్ సూర్యకుమార్ అనే పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫాక్టరీలో జరుగుతోంది.

# గతంలో కంటే ఇప్పుడే నేను బాగున్నా: సమంత

సినీ నటి సమంత తన తాజా ఇంటర్వ్యూలో జీవితం, విజయం, వ్యక్తిగత ఎదుగుదలపై పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. గత కొంతకాలంగా వెండితెరకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం తాను మానసికంగా ఎంతో దృఢంగా, సంతోషంగా ఉన్నానని ఆమె తెలిపారు. నాగచైతన్యతో విడిపోయిన తర్వాత ఒంటరిగానే జీవితాన్ని సాగిస్తున్న సమంత, ప్రస్తుతం తన కెరీర్‌పై పూర్తి దృష్టి సారించారు.ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ, "కీర్తి ప్రతిష్టలకు అతీతంగా, స్వేచ్ఛగా జీవితాన్ని గడపడమే నిజమైన విజయమని నేను భావిస్తున్నాను. గత రెండేళ్లుగా నేను నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాలేదు. ఈ విరామంలో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను, వ్యక్తిగతంగా ఎంతో సాధించాను. జీవితంలో ఒకే వృత్తానికి పరిమితం కాకుండా స్వేచ్ఛగా వృద్ధిలోకి రావడం, పరిణితి సాధించడం అన్నింటికంటే ముఖ్యం" అని వివరించారు.తనకు రెండేళ్లుగా విజయాలు లేవని చాలా మంది అనుకోవచ్చని, కానీ గతంలో కంటే ఇప్పుడు తాను మెరుగ్గా ఉన్నానని సమంత పేర్కొన్నారు. "ప్రతి రోజూ ఉత్సాహంగా నిద్రలేస్తున్నాను.

